

నవభూమి
వరంగల్
అనుబంధం
20 జనవరి,2025 సోమవారం పేజీలు:3
www.epaper.navabhoomi.in

21 నుండి 24 వరకు నిర్వహించే గ్రామసభలకు

విస్తృత ఏర్పాట్లు చేయాలి

- గ్రామ సభలకు విస్తృత ఏర్పాట్లు చేయాలి
- అర్హులందరికి రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇండ్లు
- గ్రామ సభలలో దరఖాస్తుల స్వీకరణ
- జిల్లా కలెక్టర్ అండ్ మెజిస్ట్రేట్ అద్వైత్ కుమార్ సింగ్

2

మహబూబాబాద్ జనవరి 19, నవభూమి: రేషన్ కార్డులు, రైతు భరోసా, ఇందిరమ్మ ఇండ్లు, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పథకాల ఫీల్డ్ వెరిఫికేషన్, గ్రామ సభల పై ఆదివారం ఐడిఓసి లోని ప్రధాన సమావేశ మందిరంలో అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) లెనిన్ వత్సల్ టొప్పో, సీఈఓ పురుషోత్తం ,ఆర్ డి ఓ,తహసీల్దార్ లు , వ్యవసాయ శాఖ అధికారి , సివిల్ సప్లై, ఎంపిడిఒ, వ్యవసాయ అధికారులు,ఎంపీవో లు, లతో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ సర్వే పురోగతి పై అధికారులను అడిగి తెలుసుకున్నారు. అనంతరం అయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఆదేశాల మేరకు జనవరి 21 నుండి 24 వరకు నిర్వహించే గ్రామసభ లకు విస్తృత ఏర్పాట్లు చేయాలని గతంలో నిర్వహించిన ప్రజాపాలన గ్రామసభల మాదిరిగానే 21 నుండి చేపట్టే గ్రామ సభలను నిర్వహించాలని, ప్రతీ రోజు ఒక గ్రామ పంచాయతీ లో మాత్రమే గ్రామ సభలు నిర్వహించాలని, గ్రామ సభలకు హాజరయ్యే ప్రజలకు కనీస మౌలిక సదుపాయాలను కల్పించాలని కోరారు. ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా నిర్వహించే ఈ కార్యక్రమాన్ని సమర్థవంతంగా నిర్వహించాలన్నారు. సమస్యాత్మక ప్రాంతాలలో ముందస్తు జాగ్రత్తలు చేపట్టాలని స్పష్టం చేశారు. అర్హులైన ప్రతి ఒక్కరికి రేషన్ కార్డ్ లు జారీ చేయడం జరుగుతుందని రేషన్ కార్డుల జారీ ఇందిరమ్మ ఇండ్ల పథకం నిరంతరం ప్రక్రియ అని చివరి లబ్ధిదారుల వరకు అందించడం జరుగుతుందని ఎలాంటి ఆందోళన చెందాల్సిన అవసరం లేదని అన్నారు. ఈ నెల 21 నుంచి 24 వ తేదీ వరకు నిర్వహించే గ్రామ సభలలో వచ్చిన దరఖాస్తులను స్వీకరించడంతో పాటు ప్రజాపాలన లో వచ్చిన దరఖాస్తులను కూడా పరిశీలించడం జరుగుతుందని ప్రస్తుతం ప్రచారంలో ఉన్న రేషన్ కార్డ్ ల లబ్ధిదారుల జాబిత కులగణన (సామాజిక) సర్వే ఆదారంగా తయారు చేసిందని ఇది తుది జాబితా కాదని పేర్కొన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఈ నెల 26 వ తేదీ నుంచి ప్రతిష్టాత్మకంగా నాలుగు సంక్షేమ పథకాలకు శ్రీకారం చుట్టబోతుందని , రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇండ్ల కోసం ఈ నెల 21 నుండి 24 వరకు నిర్వహించే గ్రామ సభలలో దరఖాస్తులను ప్రజాపాలన సేవా కేంద్రాల ద్వారా కూడా కొత్త రేషన్ కార్డులకు, కొత్త సభ్యుల చేర్పులకై దరఖాస్తులు కూడా స్వీకరించడం జరుగుతుందని ఇప్పటికే , గతంలో జరిగిన ప్రజాపాలన సదస్సులలో స్వీకరించిన దరఖాస్తుల జాబితాలో అర్హులైన వారిని గుర్తించే ప్రక్రియ పురోగతిలో ఉందని తెలిపారు. మిగిలిన ఫీల్డ్ వెరిఫికేషన్ రేపటి లోగా పూర్తి చేయాలని,గ్రామ సభలో కలెక్ట్ చేసేటప్పుడు హెడ్ ఆఫ్ ద ఫ్యామిలి నంబర్, పేర్లు, ఆధార్ నెంబర్, మొబైల్ నెంబర్ అడ్రస్ తీసుకోవాలని, ఎవరివైనా పేర్లు మిస్ అయితే ప్రజాపాలన మీ సేవ కేంద్రాల లో దరఖాస్తులు చేసుకోవచ్చన్నారు. రేషన్ కార్డులకు సంబంధించి ప్రతిదీ రిజిష్టర్ లో నమోదు చేయాలని, ఇందిరమ్మ ఇండ్లకు సంబంధించి ఇంటి స్థలం ఉన్న వారి జాబిత ఇంటి స్థలం లేని వారి రెండు జాబితాలను గ్రామ సభలలో ప్రదర్శించాలని, అలాగే కొత్తగా గ్రామ సభలలో వచ్చే దరఖాస్తులను కూడా పరిశీలించాలని సూచించారు. జిల్లాలో అర్హులైన ప్రతీ ఒక్కరికీ రేషన్ కార్డులను ఇవ్వడం జరుగుతుందని రేషన్ కార్డుల మంజూరికి దరఖాస్తులను స్వీకరించే ప్రక్రియ నిరంతరం కొన సాగుతుందని స్పష్టం చేశారు. వ్యవసాయ యోగ్యమైన ప్రతీ భూమికి రైతు భరోసా కల్పించడం జరుగుతుందని అన్నారు. వ్యవసాయ అధికారులు, రెవిన్యూ అధికారులు సంయుక్తంగా రైతు భరోసా లబ్దిదారులను గుర్తించాలన్నారు. ఉపాధి హామీ పథకంలో కనీసం ఇరవై రోజుల పాటు కూలి పనికి వెళ్లిన వారికే ఇందిరమ్మ ఆత్మీయ భరోసా వర్తింప చేయడం జరుగుతుందని తెలిపారు. ప్రతీ కుటుంబంలో మహిళల బ్యాంకు ఖాతాల కే ఇందిరమ్మ ఆత్మీయ భరోసా మొత్తాన్ని బదిలీ చేయడం జరుగుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో మహబూబాబాద్, తొర్రూరు ఆర్డిఓలు గణేష్, కృష్ణవేణి, డిఆర్డిఓ మధుసూదన రాజు, డిసిఓ వెంకటేశ్వర్లు, బిసి వెల్ఫేర్ ఆఫీసర్ నరసింహస్వామి, డిహెచ్ఓ మరియన్న, డిస్ఓ ప్రేమ్ కుమార్, డిపిఓ హరిప్రసాద్, డిఏఓ విజయనిర్మల, వివిధ మండలాల ప్రత్యేక అధికారులు, మునిసిపల్ కమిషనర్లు తహశీల్దార్ లు,ఎం.పి.డి.ఓ.లు, తదితరులు పాల్గొన్నారు.

రాష్ట్రంలోని ప్రతి ఒక్క పేదకుటుంబానికి

సంక్షేమ పథకాలను అందజేస్తాం

- తెలంగాణ రాష్ట్ర మంత్రి వర్యులు వెల్లడి

జనగామ ప్రతినిధి నవభూమి ప్రతినిధి 19 రాష్ట్రంలోని పేద కుటుంబాలకు చెంది అర్హులైన ప్రతి ఒక్కరికి రేషన్ కార్డులు ఇందిరమ్మ ఇండ్లు రైతు భరోసా ఇందిరమ్మ ఆత్మీయ భరోసా అందిస్తామని ఇదొక సంక్షేమపథకాలు నిరంతర ప్రక్రియని రాష్ట్ర నీటి పారుదల, పౌర సరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి, సమాచార పౌర సరఫరాల శాఖ, రెవెన్యూ, గృహ నిర్మాణ శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి, రాష్ట్ర వ్యవసాయ, జౌళి మార్కెటింగ్ సహకార శాఖల మంత్రి తుమ్మల నాగేశ్వరరావులు తెలిపారు. శనివారం హైదరాబాద్ నుండి నూతన రేషన్ కార్డులు జారీ, రైతు భరోసా, ఇందిరమ్మ ఇండ్లు, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా తదితర పథకాలపై రాష్ట్ర మంత్రులు ఉత్తమ్ కుమార్ రెడ్డి, పొంగులేటి శ్రీనివాస రెడ్డి, తుమ్మల నాగేశ్వరరావు, సీఎస్ శాంతి కుమారిలతో కలిసిఅన్ని జిల్లాల కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ ల్లో జనగామ ఐడిఓసి కార్యాలయం నుండి జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్,అదనపు కలెక్టర్ రోహిత్ సింగ్, పింకేష్ కుమార్ వివిధ శాఖలకు చెందిన అధికారులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రులు మాట్లాడుతూ, రాష్ట్రంలో అర్హులైన ప్రతీ ఒక్కరికీ రేషన్ కార్డులు, రైతు భరోసా, ఇందిరమ్మ ఇండ్లు, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పథకాలు అందే వరకు ఈప్రక్రియ కొనసాగుతుందని తెలిపారు. అర్హులైన ప్రతీ ఒక్కరికి పథకాలు అందచేసే ఈ కార్యక్రమం కొనసాగుతూనే వుంటుందని ఇప్పుడు కొత్త రేషన్ కార్డుల జాభితాలో పేర్లు రాని వారు ఎలాంటి ఆందోళన చెందాల్సిన అవసరం లేదని స్పష్టం చేశారు. కుల సామాజిక ఆర్థిక సర్వే, పాతరేషన్ కార్డుల ఆధారంగా పేర్లునమోదు చేయడం జరిగిందని పేర్కొన్నారు. వీటిల్లో ఎవరైనా పేర్లు రాని వారుంటే ఈనెల 21వ తేది నుండి జరిగే గ్రామ సభలలో దరఖాస్తు చేసుకోవాలని మంత్రులు తెలిపారు. దరఖాస్తు చేసుకున్న ప్రతి అర్హుడికి పథకాలు అందజేస్తామని, ఇప్పుడు రాలేదని ఎవరూ ఆందోళన చెందాల్సిన అవసరం లేదని వారు స్పష్టం చేశారు. రాష్ట్రంలో అర్హులైన అందరికి రేషన్ కార్డులుఅందజేయాలన్నదే రాష్ట్ర ప్రభుత్వ లక్ష్యమని అసత్య ప్రచారాలను ప్రజలు నమ్మొద్దని మంత్రులు వివరించారు.

లబ్ధిదారుల ఎంపిక ప్రక్రియలో పారదర్శకంగా వ్యవహరించాలి

2

నవభూమి దినపత్రిక వార్తకు స్పందన

6

ఆర్టీసీ బస్టాండ్ ఏర్పాటు

దామెరకుంటలో ఉచిత కంటి వైద్య శిబిరం

కాటారం,జనవరి 19 నవభూమి ప్రతినిధి: కాటారం మండలం దామెరకుంట గ్రామంలో ఆదివారం ఉచిత మెగా కంటి వైద్య శిబిరం నిర్వహించారు.మంత్రి శ్రీధర్ బాబు,శ్రీను బాబు ఆదేశాల మేరకు శ్రీపాద ట్రస్ట్ ఆధ్వర్యంలో పటేల్ ఐ కేర్ సౌజన్యంతో నిర్వహించిన ఈ కంటి వైద్య శిబిరాన్ని మాజీ సర్పంచ్ బాసాని రఘువీర్, కాంగ్రెస్ సీనియర్ నాయకులు ఏనగంటి తిరుపతి రెడ్డి,యూత్ కాంగ్రెస్ నాయకులు కలిసి ఈ ఉచిత కంటి పరీక్ష ను ప్రారంభించారు.ఈ ఉచిత కంటి వైద్య శిబిరంలో సుమారు 55 మంది రోగులకు కంటి పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులు,ఐ డ్రాప్స్ అందజేశారు.సుమారు 43 మంది రోగులకు ఆపరేషన్ నిమిత్తం రేకుర్తి కంటి ఆసుపత్రి కి తరలించనున్నారు.ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల్లో కంటి వైద్య శిబిరాలు నిర్వహించి,పేదలకు వైద్య సేవలు అందిస్తున్న పటేల్ ఐ కేర్ బృందాన్ని స్థానికులు అభినందించారు.ఈ కార్యక్రమంలో బాసాని రఘువీర్,ఎనగంటి తిరుపతి రెడ్డి,కోడిపెల్లి రాము, జిల్లెల సాగర్,పొనగంటి రవితేజ,మోతి నారాయణ,కోడిపెల్లి సాగర్,గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

ఖోఖో ప్రపంచ కప్‌లో ఫైనల్ చేరిన భారత జట్టుకు శుభాకాంక్షలు తెలిపిన జంగా

తెలంగాణ రాష్ట్ర ఆయిల్ ఫెడ్ కార్పొరేషన్ చైర్మెన్, జంగా.రాఘవ రెడ్డి

జనగామ నవభూమి ప్రతినిధి జనవరి 19 ఖోఖో ప్రపంచ కప్ 4వ సెమీ ఫైనల్లో భారత్ జయకేతనం ఎగరవేసి ఢిల్లీలోని ఇందిరా గాంధి స్టేడియంలో శుక్రవారం రాత్రి హెూరా హెూరిగా జరిగిన ఈమ్యాచ్ లో దక్షిణాఫ్రికపై విజయానంతరం బారత ఖోఖో జట్టుకు తెలంగాణ రాష్ట్ర ఆయిల్ ఫెడ్ కార్పొరేషన్ ఛైర్మెన్, జంగా.రాఘవరెడ్డి ప్రత్యేకంగా శుభాకాంక్షలు తెలియచేసినారు.ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ,జరుగబోయే ఫైనల్ మ్యాచ్లొ గెలిచి భారత్ ప్రపంచకప్పు అందుకోవాలని ఆశీస్తూ అభినందనలు తెలిపినారు.

Disney+ hotstar
Nutrela
SURUVI KHATUN
BEST ATTACKER

KHO KHO WORLD CUP INDIA 2025

లబ్ధిదారుల ఎంపిక ప్రక్రియలో

పారదర్శకంగా వ్యవహరించాలి

జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్

జనగామ నవభూమి ప్రతినిధి జనవరి 19 లబ్ధిదారుల ఎంపిక ప్రక్రియలోపారదర్శకంగా వ్యవహరించాలని జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ అన్నారు.శనివారం సాయంత్రం జిల్లా సమీకృత కలెక్టర్ కార్యాలయంలోని వీడియో కాన్ఫరెన్స్ హాల్ నుంచి అదనపు కలెక్టర్లు (స్థానిక సంస్థలు) పింకేష్ కుమార్, (రెవెన్యూ) రోహిత్ సింగ్ లతో కలిసి జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ ఆర్డీవోలు, ఎస్డీసీలు, సంబంధిత జిల్లా అధికారులు, మండల ప్రత్యేక అధికారులు, ఎంపిడిఓలు, ఎంపీఓలు, తహసీల్దార్ లతో రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, కొత్త ఆహార భద్రత కార్డులు (రేషన్ కార్డులు), ఇందిరమ్మ ఇళ్లకు సంబంధించి ఇప్పటివరకు చేపట్టిన క్షేత్రస్థాయి సర్వే, గ్రామ సభల నిర్వహణపై సమీక్షించారు.ఈసందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టనున్న రైతు భరోసా ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, కొత్త ఆహార భద్రత కార్డులు, ఇందిరమ్మ ఇళ్ల వంటి కీలకమైన నాలుగు సంక్షేమ పథకాల అమలును జనవరి 26న ప్రారంభించనున్న నేపథ్యంలో క్షేత్రస్థాయి పరిశీలనను పక్కాగా పూర్తిచేయాలని, గ్రామ సభలను సజావుగా నిర్వహించాలని సూచించారు. గ్రామ సభల నిర్వహణ గురించి అన్ని గ్రామాల్లో విస్తృత ప్రచారకార్యక్రమాలు చేపట్టాలని తెలిపారు.ఈజూమ్ సమీక్షలో జనగామ ఆర్డీవో గోపీరామ్, యూనిట్ 1,2ల స్పెషల్ డిప్యూటీ కలెక్టర్లు సుహాసిని, హనుమాన్ నాయక్, డీఆర్డీఏ వసంత, డీపీఓ స్వరూప, డీఏఓ రామారావు నాయక్, డీసీఎస్ఓ సరస్వతి, మునిసిపల్ కమిషనర్ వెంకటేశ్వర్లు, ఏడీ సర్వే అండ్ ల్యాండ్స్ మన్యంకొండ, అన్ని మండలాల ప్రత్యేక అధికారులు, తహసీల్దార్లు, మునిసిపల్ ప్రత్యేక అధికారులు, అన్ని మండలాల ఎంపిడిఓలు, ఎంఏఓలు, తహసీల్దార్ లు, తదితరులు పాల్గొన్నారు.

ANGANA
RISING

ప్రతి నిరుపేదకు సంక్షేమ పథకాలను అందజేయడానికి

అర్హుల ఎంపిక కీలకం

◆ లబ్ధిదారుల ఎంపికకు ప్రభుత్వం నిరంతర ప్రక్రియ ◆ జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్

జనగామ నవభూమి ప్రతినిధి జనవరి 19 జిల్లాలోని ప్రతి నిరుపేదకుటు%శీ%బానికి సంక్షేమ పథకాలను ప్రభుత్వ లక్ష్యంతో అందజేసేందుకు కృషి చేస్తామని జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ తెలిపారు.ఆదివారం, జిల్లాలోని బచ్చన్నపేట, నర్మేట మండల పరిధిలో, జనగామ మండలంలోని శామీర్పేట పసరమడ్ల గ్రామపంచాయతీల్లో అలాగే మున్సిపాలిటీపరిధిలోని5వవార్డులో గల ఇందిరమ్మ కాలనీలో నాలుగవ రోజు కొనసాగుతోన్న రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా,కొత్త ఆహారభద్రత కార్డులు, ఇందిరమ్మ ఇళ్ల సర్వే ప్రక్రియను కలెక్టర్ క్షేత్ర స్థాయిలో సందర్శించి నిశితంగా పరిశీలించారు.ఈసందర్భంగా ఇప్పటివరకు ఎంత మేరకు సర్వే జరిగింది? ఎన్ని ఇళ్లు పూర్తయ్యాయని?వంటి తదితరవివరాలను అధికారులను అడిగి తెలుసుకున్నారు.అలాగే ప్రతి ఇంటింటికీ వెళ్లి ఆయాకుటుంబ సభ్యులతో కలెక్టర్ మాట్లాడి వారి సమస్యలపై ఆరా తీసి, సందేహాలను నివృత్తి చేసి, భరోసా కల్పించారు.ఈ సర్వే ప్రక్రియను ఎట్టి పరిస్థితుల్లోనూ నిర్దేశిత గడువు(నేటీ)లోగా పూర్తిచేయాలని ఆదేశించారు. పథకాల అమలులో సమన్వయంతో వ్యవహరించాలని లబ్ధిదారుల ఎంపిక నిరంతర ప్రక్రియ అని, దీనిపై ఎవరూ కూడా ఆందోళన చెందాల్సిన అవసరం లేదనే విషయాన్ని ప్రజల్లోకి విస్తృత ప్రచార కార్యక్రమాల ద్వారా తీసుకెళ్ళాలని, నిర్లక్ష్యానికి ఆస్కారం లేకుండా లబ్ధిదారుల ఎంపిక ముసాయిదా జాబితాను రూపొందించాలనిసూచించారు.రాష్ట్ర ప్రభుత్వం ఈనెల 26 నుంచి ప్రతిష్టాత్మకంగా నాలుగు సంక్షేమ పథకాలకు శ్రీకారం చుట్టబోతోందని, రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇళ్ల కోసం ఈ నెల 21 నుంచి 24 వరకు నిర్వహించే గ్రామ సభల్లో అభ్యంతరాలను, ప్రజాపాలన సేవా కేంద్రాల ద్వారా కూడా కొత్త రేషన్ కార్డులకు (లేదా) కొత్త సభ్యుల చేర్పులకు దరఖాస్తులు కూడా స్వీకరించడం జరుగుతుందని స్పష్టం చేశారు.అర్హులైన ప్రతి ఒక్కరికీ నిరంతర ప్రక్రియగా రేషన్ కార్డులను అందజేస్తామని, కులగణన సర్వే ఆధారంగా రేషన్ కార్డుల్లో ఎవరైనా కుటుంబ సభ్యులు లేని వాటి దరఖాస్తులను అదే విధంగా గతంలో మీ-సేవా కేంద్రాల్లో కొత్తగా కుటుంబ సభ్యుల చేర్పుల కోసం, మ్యుటేషన్స్ పెండింగ్లో ఉన్న దరఖాస్తులు, ప్రజాపాలన సేవా కేంద్రంలో వచ్చిన దరఖాస్తుల ఆధారంగా క్షుణ్ణంగా సర్వే జరుగుతోందని తెలిపారు.ఇందిరమ్మ ఇళ్ల సర్వేలో భాగంగా జిల్లాలో వంద శాతం పూర్తయ్యిందని, ఎంపిడిఓ, మునిసిపల్ కమిషనర్ లాగిన్లలోని సూపర్ చెక్లు కూడా పూర్తయినట్లు వెల్లడించారు. అలాగే గ్రామ సభలను నిర్వహించి వాటిలోఈలబ్ధిదారుల ముసాయిదాజాబితాను ప్రదర్శిస్తామన్నారు అందులో ఏమైనా అభ్యంతరాలు వస్తే ఖచ్చితంగా స్వీకరిస్తామని, ఇంకా ఎవరైనా మొత్తానికే అర్జీ చేసుకోని వారు ఉంటే ప్రజాపాలన సేవా కేంద్రాల్లో కొత్తగా దరఖాస్తు చేసుకోవచ్చని కోరారు. నిరుపేద కుటుంబాలకు లబ్ధి చేకూరే విధంగా పారదర్శకంగా ఈసర్వేను చేపట్టుతున్నట్లు తెలిపారు.అదే విధంగా ఈ నెల 21 నుంచి 24 వరకు నిర్వహించే గ్రామ సభల్లో ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొనాలని కలెక్టర్ విజ్ఞప్తి చేశారు.రైతు భరోసా కింద సాగుకు అనువుగా లేని భూములను అత్యంత జాగ్రత్తగా గుర్తించాలని, అర్హుల ఎంపిక చాలా ముఖ్యమన్నారు ఈపరిశీలనలో మండల ప్రత్యేక అధికారి రామారావు నాయక్, తహసీల్దార్ హుస్సేన్, ఇతర సంబంధిత అధికారులు, సిబ్బంది, పాల్గొన్నారు.

నేటిలోపు క్షేత్రస్థాయి సర్వే పరిశీలనను పూర్తిచేయాలి

జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) రోహిత్ సింగ్

జనగామ నవభూమి ప్రతినిధి జనవరి 19 నేటి(సోమవారం)లోపు అధికారులు క్షేత్ర స్థాయిలో సర్వేను పూర్తి చేయాలని జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ)రోహిత్ సింగ్ ఆదేశించారు. ఆదివారం,జిల్లాలోని చిల్పూర్ మండలం చిన్నపెండ్యాల గ్రామం, ఘనపూర్ స్టేషన్ నియోజకవర్గంలో శివునిపల్లి గ్రామం జఫర్గడ్ మండలంలోని ఉప్పుగల్ గ్రామ పంచాయతీల పరిధిలో ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేయనున్న రైతు భరోసా ఇందిరమ్మ ఆత్మీయ భరోసా కొత్త ఆహార భద్రత కార్డులు ఇందిరమ్మ ఇళ్ల పథకాల ద్వారా అర్హులకు లబ్ధి చేకూర్చే విధంగా అధికారులు క్షేత్రస్థాయిలో చేపట్టిన సర్వే ప్రక్రియను అదనపు కలెక్టర్ (రెవెన్యూ) రోహిత్ సింగ్ సందర్శించి, పరిశీలించారు. ఈసందర్భంగా సర్వే బృందాలు వివిధ సంక్షేమ పథకాల అమలుకై లబ్ధిదారులను గుర్తించేందుకు అవలంబిస్తున్న ప్రభుత్వ విధివిధానాలను సేకరిస్తున్న సమాచారాన్ని క్షుణ్ణంగా పర్యవేక్షించారు. అలాగే గ్రామ పంచాయతీల శివార్లలో గల ఆయా సర్వే నంబర్లలోని రైతులకు సంబంధించిన పట్టా భూములు, అసైన్డ్ స్థలాల వివరాల గురించి అధికారులను ఆరాతీశారు. ఈసర్వే ప్రక్రియలో సేకరించిన కుటుంబాల వివరాలను ఫార్మ్ లలో స్పష్టంగా నమోదు చేయాలని సూచించారు. ఈపరిశీలనను వేగవంతంతోనిర్ణీతగడువు(నేటి)సోమవారం లోపు అర్హుల ఎంపిక సర్వే పూర్తిచేయాలని ఆదేశించారు. ఈపరిశీలనలో అదనపు కలెక్టర్ వెంట మండల ప్రత్యేక అధికారి మాధవీ లత, ఎంపిడిఓ శంకర్ నాయక్ తహసీల్దార్ సరస్వతి, ఇతర సంబంధిత అధికారులు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

లలితా జ్యువెలర్స్ 57వ బ్రాంచ్‌ను ప్రారంభించిన వరంగల్ ఎంపీ

వరంగల్ ఎంపి, డాక్టర్ కడియం కావ్య

జనగామ నవభూమి ప్రతినిధి జనవరి 19 హన్మకొండ రాయపురలో నూతనంగా ఏర్పాటు చేసిన లలితా జ్యువెలర్స్ 57వ బ్రాంచ్ ప్రారంభోత్సవ కార్యక్రమానికి వరంగల్ పశ్చిమ శాసన సభ్యులు నాయిని రాజేందర్ రెడ్డి, నగర మేయర్ గుండు.సుధారాణి, లలితా జ్యువెల్లర్స్ ఎండీ ఎం.కిరణ్‌కుమార్‌లతో కలసి ఎంపీ డాక్టర్ కడియం కావ్య ముఖ్య అతిథులుగా పాల్గొని లలితా జ్యువెల్లర్స్ షోరూమ్ ను ప్రారంభించారు. అనంతరం ఎంపీ డాక్టర్ కడియం కావ్య మాట్లాడుతూ,వ్యాపార రంగంలో హైదరాబాద్ తరువాత వరంగల్ నగరం అత్యంత వేగంగా అభివృద్ధి చెందుతుంద న్నారు. ఇలాంటి వ్యాపార సంస్థల ఏర్పాటుతో ఎంతో మంది స్థానిక యువతకు ఉద్యోగ అవకాశాలు లభిస్తున్నాయని, వరంగల్ ప్రజలు నగలకు హైదరాబాద్ వంటి ప్రాంతాలకు వెళ్లకుండా లలితా జ్యువెలరీ మనకు అందుబాటులోకి వచ్చిందని అన్నారు. దక్షిణ భారతదేశంలో అగ్రగామిగా గుర్తింపు తెచ్చుకున్న లలితా జ్యువెల్లరి అన్ని ప్రాంతాల వారికి తక్కువ తరుగు,తక్కువ ధరలో నగలు ఇవ్వాలనే ఉద్దేశంతో ప్రజల మన్ననలు పొందుతున్న యాజమాన్యాన్ని ఎంపీ అభినందించారు. వినియోగదారులకు నాణ్యమైన బంగారు ఆభరణాలను అందుబాటు ధరలలో అందించాలని సూచించారు. ఈకార్యక్రమంలో వరంగల్ స్థానిక ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

ఉపాధ్యాయుడు సామాజిక ఇంజనీరు: టిపిటిఎఫ్

నాయకత్వం స్ఫూర్తిదాయకం

మహబూబాబాద్ నవభూమి :తెలంగాణ ప్రోగ్రెసివ్ టీచర్స్ ఫెడరేషన్ మహబూబాబాద్ జిల్లా శాఖ ఆధ్వర్యంలో డీఎస్సీ- 2024 ఉపాధ్యాయుల అవగాహన సదస్సు ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఆడిటోరియంలో జిల్లా అధ్యక్షులు బలాస్టి రమేష్ అధ్యక్షతన నిర్వహించారు. ఈ సదస్సులో ప్రధాన వక్తగా ఏపీటీఎఫ్ పూర్వ రాష్ట్ర అధ్యక్షులు ఏ నరసింహారెడ్డి పాల్గొని ఉపాధ్యాయ ఉద్యమ చరిత్ర- సమకాలిన అంశాలు అనే అంశంపై ప్రసంగించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారానికి చేపట్టిన ఉమ్మడి ఉద్యమాల నిర్మాణంలో ఆనాటి ఏపీటీఎఫ్ క్రియాశీలక పాత్ర పోషించిందని ఉపాధ్యాయ ఉమ్మడి ఉద్యమ సంస్థ ఫ్యాప్టో చైర్మన్ గా 14 సంవత్సరాలు ఏపీటీఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు గా నాయకత్వం వహించి అనేక సమస్యలను పరిష్కరించడం జరిగిందని వివరించారు. ఉపాధ్యాయ సంఘాలలో ఆనాటి ఏపీటీఎఫ్, ప్రస్తుత టిపిటిఎఫ్ కు ప్రత్యేక స్థానం ఉన్నదని ఫెడరేషన్ కేవలం ఉపాధ్యాయుల సంక్షేమం కోసమే కాకుండా విద్యారంగ అభివృద్ధి, సామాజిక సమస్యల పైన నిరంతరం పోరాటాలు చేస్తుందని అన్నారు. ఇలాంటి పోరాట వారసత్వం కలిగిన టి పి టి ఎఫ్ ను ముందుకు తీసుకు పోవాల్సిన బాధ్యత ఈ నూతన ఉపాధ్యాయుల పైన ఉన్నదని అన్నారు. టి పి టి ఎఫ్ పూర్వ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మైస శ్రీనివాస్ మాట్లాడుతూ, ఉపాధ్యాయులు సామాజిక ఇంజనీర్లని, విద్యార్థులను ఉత్తమ పౌరులుగా తీర్చిదిద్దడంతోపాటు సామాజిక సమస్యలను పరిష్కరించడంలో ముందుండాలని, ప్రస్తుతం తెలంగాణ రాష్ట్రంలో ఉపాధ్యాయులు, విద్యా రంగం అనేక సవాళ్లను ఎదుర్కొంటున్న పరిస్థితుల్లో వృత్తిలోకి అడుగుపెట్టిన నూతన ఉపాధ్యాయులు ఉపాధ్యాయ, విద్యారంగ సమస్యల పైన అవగాహన కలిగి ఉండవలసిన అవశ్యకత ఎంతైనా ఉందన్నారు. ప్రభుత్వ విద్యా రంగం సుదీర్ఘకాలం మునగడ కొనసాగించాలంటే నూతనంగా వచ్చిన ఉపాధ్యాయులు అంకితభావంతో పనిచేసి ప్రభుత్వ పాఠశాలలో చదువుతున్న విద్యార్థుల భవిష్యత్తును తీర్చిదిద్దాల్సిన అవసరం ఉందన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి పులిచింత విష్ణువర్ధన్ రెడ్డి రాష్ట్ర కౌన్సిలర్ శ్రీశైలం సోమవారం ఐలయ్య ఏ సువర్ణ జిల్లా ఉపాధ్యక్షులు బొల్లం శ్రీనివాస్ చీకటి ఉపేందర్,జిల్లా కార్యదర్శులు రాచకొండ ఉపేందర్, టి రవీందర్,కొండం జనార్ధన్, సబియా భాను, చింత శ్రీలత వివిధ మండలాల బాధ్యులు సారెడ్డి రామలింగారెడ్డి, ఏ బాబురావు, సజ్జనము విద్యాసాగర్, గుండ్ల విజయ్ కుమార్, జి వెంకట రామ నరసయ్య, పపావత్ యాదగిరి, బాలాజీ, ఎం భావ్ సింగ్, వై క్రాంతి కుమార్, వై యాదయ్య, తీగల రమేష్ సీనియర్ నాయకులు బి రాజు సోమ విష్ణువర్ధన్, ఆర్ యాదగిరి,వి మనోహర్, పొద్దుటూరి రమేష్, వి ఎండి రఫిక్,చిందం శ్రీనివాస్, ధనుంజయ నాయుడు, 150 మందికి పైగా నూతన ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

కొత్త కార్డులు కొందరికే

జనగామ నవభూమి కొత్త రేషన్ కార్డుల జారీ ప్రక్రియ గందరగోళంగా మారింది. అర్హత ఉన్నా కొందరి పేర్లు సివిల్ సప్లయ్ శాఖ పంపిన జాబితాలో లేకపోవడంతో ఆందోళన చెందుతున్నారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన తర్వాత ప్రజాపాలన ద్వారా స్వీకరించిన దరఖాస్తులను పక్కన పెట్టి, ఇటీవల చేపట్టిన కులగణన సర్వేనే ప్రామాణికంగా తీసుకోవడంతో ఉమ్మడి వరంగల్ జిల్లావ్యాప్తంగా చాలాచోట్ల అర్హులకు అన్యాయం జరుగుతున్నది. కులగణన సర్వేలో రేషన్‌కార్డు ఉందా.. లేదా అనే వివరాలను అధికారులు సేకరించగా, వాటి ఆధారంగా సివిల్ సప్లయ్ శాఖ కమిషనరేట్ అధికారులు జాబితాను రూపొందించి జిల్లా సివిల్ సప్లయ్ అధికారులకు పంపించారు. ఈ జాబితా ఆధారంగానే ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన కమిటీలు గ్రామాల్లో ఇంటింటికీ తిరిగి పరిశీలించి గ్రామసభలు పెట్టి, అర్హులను ఎంపిక చేస్తున్నది. అయితే, ఇప్పటికే తాము రేషన్ కార్డు కోసం దరఖాస్తు చేసుకొన్నామని, వచ్చిన జాబితాలో తమ పేర్లు రాలేదని అర్హత ఉన్న కొందరు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. అసలు కార్డులు ఎవరికి వస్తాయో.. ఎవరికి రావో తెలియని పరిస్థితి నెలకొందని వాపోతున్నారు. ఎన్నికల ముందు అర్హులైన ప్రతి ఒక్కరికీ రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇండ్లు, ప్రభుత్వ సంక్షేమ ఫలాలు అందిస్తామంటూ మోసపూరిత హామీలిచ్చి అధికారంలోకి వచ్చి, ఇప్పుడు నిబంధనల పేరుతో కొర్రీలు పెట్టి కోతలు విధిస్తున్నారని ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. నిబంధనలు, కొర్రీలతో లబ్ధిదారుల సంఖ్యను తగ్గించేందుకు ప్రభుత్వం కుట్రలు చేస్తున్నదని పలువురు విమర్శిస్తున్నారు. గతంలో ఉన్న నిబంధనల ఆధారంగానే ఇప్పుడు కూడా వినియోగిస్తున్నారు.ప్రకారం.. పట్టణ పరిధిలో రూ.2 లక్షలు, గ్రామీణ ప్రాంతాల్లో రూ.1.50 లక్షల ఆదాయం, మూడున్నర ఎకరాల తరి, ఏడున్నర ఎకరాల ఖుష్కి మించని వారు అర్హు లు. ప్రభుత్వం పెట్టిన నిబంధనలతో అర్హులైన వారికి రేషన్‌కార్డులు దక్కేలా లేవనే అభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి. ఈ నెల 20వ తేదీ నుంచి 24వ తేదీ వరకు గ్రామ, వార్డు సభలు నిర్వహించి అభ్యంతరాలు స్వీకరిస్తారు. ఆ తర్వాత తుది జాబితాను ఖరారు చేసి కలెక్టర్ల ద్వారా పౌరసరఫరాల శాఖ రేషన్ కార్డులు మంజూరు చేసే అవకాశం ఉంది. హనుమకొండ జిల్లా సివిల్ సప్లయ్ అధికారులకు 14431 మందితో కూడిన జాబితాను పంపగా, దాని ఆధారంగానే సర్వే చేస్తున్నారు. ఇదే విషయమై సివిల్ సప్లయ్ డీసీఎస్‌వోను అడుగగా సివిల్ సప్లయి కమిషనర్ కార్యాలయం నుంచి వచ్చిన జాబితా ఆధారంగా ఇంటింటా సర్వే చేస్తున్నట్లు తెలిపారు. మానుకోటలో అంతా అయోమయం..మహబూబాబాద్ జిల్లాలో రేషన్ కార్డుల సర్వే ప్రజాపాలన దరఖాస్తుల ప్రకారం చేస్తున్నారో.., కులగణన సర్వే ప్రకారం చేస్తున్నారో తెలియక ప్రజలు అయోమయంలో ఉన్నారు. ఒక గ్రామంలో సుమారుగా 400మంది రేషన్‌కార్డుల కోసం దరఖాస్తు చేసుకుంటే, కేవలం 40మందికి పేర్లు మాత్రమే జాబితాలో వచ్చాయని ప్రజలు చెబుతున్నారు. ఇదే విషయంపై మహబూబాబాద్ జిల్లా దంతాలపల్లి మండలం పెద్దముప్పారం గ్రామంలో సర్వే చేస్తున్న అధికారులను ప్రజలు అడ్డుకున్నారు. తమ గ్రామంలో అర్హులు చాలామంది ఉన్నా కొంతమంది పేర్లు మాత్రమే జాబితాలో వచ్చాయని వాపోయారు.

జనవరి 20న ప్రజావాణి రద్దు:జిల్లా కలెక్టర్

మహబూబాబాద్ జనవరి 19, నవభూమి: జనవరి 26 నుండి అమలు చేయబోయే నాలుగు సంక్షేమ పథకాలకు (రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, కొత్త ఆహార భద్రత కార్డులు, ఇందిరమ్మ ఇళ్లు) సంబంధించి ఇంటింటి సర్వే జరుగుతున్న నేపథ్యంలో, జిల్లాలోని అధికారులందరూ క్షేత్రస్థాయి పరిశీలనలో నిమగ్నమై ఉన్నందున, జనవరి 20న (సోమవారం) ప్రజావాణి కార్యక్రమం రద్దు చేస్తున్నట్లు జిల్లా కలెక్టర్ అండ్ మెజిస్ట్రేట్ అద్వైత్ కుమార్ సింగ్ ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు.జిల్లా ప్రజలు ఈ విషయం గమనించి, సోమవారం రోజు జిల్లా సమీకృత కలెక్టర్ కార్యాలయానికి వినతులు అందించడానికి రావొద్దని విజ్ఞప్తి చేశారు.

భద్రకాళి అమ్మవారిని దర్శించుకున్న వరంగల్ ఎంపీ డాక్టర్ కడియం కావ్య

వరంగల్ ఎంపి డాక్టర్,కడియం.కావ్య

జనగామ నవభూమి ప్రతినిధి జనవరి 19 మహానగరంలో చరిత్ర ప్రసిద్ధి గాంచిన శ్రీభద్రకాళీ అమ్మవారిని ఆదివారం వరంగల్ పార్లమెంట్ ఎంపి డాక్టర్ కడియం.కావ్య కుటుంబంతో కలిసి దర్శించుకున్నారు. ఆలయానికి విచ్చేసిన ఎంపీ కావ్యను ఈవో శేషభారతి అర్చకులు ఘనంగా స్వాగతం పలికారు.ముందుగా ఆలయంలో అమ్మ వారికి ఎంపీ డా.కడియం కావ్య ప్రత్యేక పూజలు నిర్వహించారు. పూజానంతరం మహామండపంలో వేదపండితులు అర్చకులు అమ్మవారి శేషవస్త్రములను బహూకరించి మహాదాశీర్వచన%శీ%తో తీర్థ ప్రసాదములు ఎంపి కావ్యకు అందజేశారు.

అర్హులందరికీ ప్రభుత్వ సంక్షేమ పథకాలు

జనగామ నవభూమి ప్రతినిధి జనవరి 19 జిల్లాలోని పేద కుటుంబాలకు చెంది అర్హత కలిగిన వారందరికీ రేషన్ కార్డులను అంద జేస్తామని, రేషన్ కార్డుల జారీ నిరంతర ప్రక్రియని జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ తెలిపారు.ఈసంథర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ,రేషన్ కార్డు జారీకి సంబంధించిన అర్హత కలిగి ప్రతీ వ్యక్తికి కార్డులు అందజేస్తామన్నారు.గ్రామ సభల్లో వార్డుల్లో ప్రజాపాలన సేవా కేంద్రాల్లో సమర్పించిన దరఖాస్తులను పరిశీలించి, అర్హులకు రేషన్ కార్డులు జారీ చేస్తామని పేర్కొన్నారు.ప్రజాపాలన ఫారమ్స్ తోపాటు ఇచ్చిన దరఖాస్తులను కూడా పరిగణనలోకి తీసుకుంటామని తెలిపారు. కుటుంబంలో విభజనైన వారు కొత్త కార్డును కావాలని తీసుకున్న దరఖాస్తును కూడా పరిశీలిస్తా మన్నారు.గతంలో పెండింగ్లో దరఖాస్తులను కూడా పరిశీలిస్తామన్నారు. ఇదివరకు ఎప్పుడూ దరఖాస్తు సమర్పించకపోయినా గ్రామాలు, వార్డుల్లోకి వచ్చే అధికారులకు దరఖాస్తులు ఇవ్వాలని సూచించారు.ఇళ్ల కోసం దరఖాస్తు చేసుకొని ప్రజా పాలన ఆన్లైన్లో రాని వారు కూడా గ్రామసభల్లో ప్రజా పాలన సేవా కేంద్రాల్లో ఇళ్ల కోసం దరఖాస్తు చేసుకోవచ్చని వెల్లడించారు.ఈనెల 26 న రాష్ట్రప్రభుత్వం ప్రతిష్టత్మకంగా అమలు చేసే రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, ఇందిరమ్మ ఇల్లు, కొత్త ఆహార భద్రత కార్డు లకు అర్హులయిన లబ్ధిదారులు ఎలాంటి ఆందోళనకు గురి కావద్దని జిల్లా కలెక్టర్

సమగ్ర పరిశీలనతోనే లబ్ధిదారుల ఎంపిక

జిల్లా అదనపు కలెక్టర్ పింకేష్ కుమార్

జనగామ నవభూమి సమగ్ర పరిశీలనతోనే లబ్ధిదారులకు ఎంపిక చేపట్టడం జరుగుతుందని జిల్లా అదనపు కలెక్టర్(స్థానిక సంస్థలు)తెలిపారు.శనివారం జిల్లాలోని లింగాల ఘనపురం మండలం వడ్డిచర్ల గ్రామ పంచాయతీ పరిధిలో నిర్వహిస్తోన్న రేషన్ కార్డుల సర్వే తీరును జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) పింకేష్ కుమార్ సందర్శించి, పరిశీలించారు.ఈసందర్భంగా సర్వే బృందాల పనితీరును పర్యవేక్షించి, సంబంధిత వివరాలను అడిగి తెలుసుకున్నారు.అలాగే ఇంటింటి కుటుంబ సభ్యులవివరాలను సరైనవిధంగా సేకరించి ఖచ్చితత్వంతో నమోదు చేయాలని సూచించారు.ఎటువంటి పొరపాట్లు జరగకుండా నిర్దేశించిన లక్ష్యానికి అనుగుణంగా ఈసర్వే ప్రక్రియను పూర్తి చేయాలనిఆదేశించారు.సమగ్రపరిశీలనతో లబ్ధిదారుల ఎంపిక ఉంటుందన్నారు.ఈనెల 26న రాష్ట్ర ప్రభుత్వం సంక్షేమ పథకాల అమలుకు శ్రీకారంతో అర్హులకు ప్రయోజనం చేకూర్చనుందని తెలిపారు. అనంతరం అదే మండలంలోని ఎంపిడిఓ కార్యాలయంలో ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పథకంలో భాగంగా లబ్ధిదారుల ముసాయిదా జాబితా తయారీ కోసం జరుగుతోన్న ఉపాధి హామీ కూలీ కుటుంబాల ఆధార్, బ్యాంకు ఖాతా లింకేజ్ ఆన్లైన్ నమోదు ప్రక్రియను తనిఖీ చేశారు.ఈనేపథ్యంలో ఆన్లైన్ నమోదులో తప్పులకు తావివ్వకుండా సక్రమంగా నిర్వ హించాలని, ఎలాంటి అలసత్వం తగదని, ఈ ప్రక్రియలో వేగం పెంచి, నిబద్ధతతో పని తీరును మెరుగుపరచాలని, త్వరితగతిన పూర్తిచేయాలని సూచించారు.ఈపరిశీలనలో అదనపు కలెక్టర్ వెంట తహసీల్దార్ రవీందర్, ఇతర సంబంధిత అధికారులు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

వడ్ల బస్తాల దొంగతనం కేసులో 359 బస్తాలు స్వాధీనం: 8మందిపై కేసు నమోదు

మహబూబాబాద్ జనవరి 19, నవభూమి: మహబూబాబాద్ జిల్లా నెల్లికుదురు మండలం మేచిరాజుపల్లి వద్ద 359 వడ్ల బస్తాలను పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. ఈ బస్తాల విలువ 4,00,000/- రూపాయలుగా అంచనా వేయబడింది. ఈ దొంగతనంలో 8 మందిపై కేసులు నమోదు చేశారు.నెల్లికుదుర్ ఎస్.ఐ,సిబ్బంది పెట్రోలింగ్ చేస్తుండగా, ఒక అశోక్ లేలాండ్ వాహనం అనుమానాస్పదంగా వేగంగా వెళ్ళుతుండగా, వాహనాన్ని ఆపి తనిఖీ చేయాగా ఆ వాహనంలో 50 వడ్ల బస్తాలు ఉన్నాయి. పోలీసుల వాటి గురించి విచారించగా కొత్తూరు జీపీ రాపర్తి మండలానికి చెందిన వాహన డ్రైవర్ హలవత్ సాగర్, ఈ బస్తాలను కేసముద్రం మార్కెట్లో రాము, నెహ్రు అనే వ్యక్తులకు అమ్మడానికి తీసుకువస్తున్నట్లు తెలిపాడు.పోలీసులు లోతుగా విచారించి మహబూబాబాద్ జిల్లా లోని మేచరాజుపల్లి లో 50, తొర్రూరు లో30, పూసపల్లి లో 30, ఇనుగుర్తి లో 20 వరంగల్ జిల్లాలోని రాపర్తి లో 104, నెక్కొండ లో 75, పర్వతగిరి లో 30 మొత్తంగా 359 దొంగిలించిన బస్తాలు స్వాధీనం చేసుకున్నారు.నెల్లికుదురు ఎస్ ఐ రమేష్ బాబు ఈ ఘటనలో ప్రధాన నిందితులు బానోత్ నెహ్రు, బానోత్ రాము (కేసముద్రం) హలవత్ సాగర్ (%ూ/శీ% భాష, కొత్తూరు జీపీ, రాపర్తి) తో పాటు 5 మంది మైనార్లు కూడా పాల్గొన్నట్లు గుర్తించి మొత్తం 8 మందిపై కేసులు నమోదు చేశారు.

ప్రమాదపుటంచున పోలారం చెరువుగట్టు రోడ్డు

మహాముత్తారం జనవరి19 నవభూమి: జయశంకర్ భూపాలపల్లి జిల్లా మహాముత్తారం మండలం పోలారం చెరువు గట్టు రోడ్డు నాలుగు గ్రామాలను కలిపే రహదారి, ఇప్పుడు ఈ రోడ్డంతా గుంతలు ఏర్పడి ప్రయాణించడానికి వీలు లేకుండా అయింది. రవాణాకు అనుకూలంగా లేక ప్రమాదపుటంచున ప్రయాణం సాగిస్తున్నారు. దాదాపు కిలోమీటర్ పొడవు ఉన్న ఈ చెరువు దారి వర్షాకాలం వస్తే బురదమయమై రాకపోకలు నిలిచిపోతాయి. పోలారం, ఉట్లపల్లి గ్రామస్తులు ఏదైనా పనులు, సమస్యలపై మండల కేంద్రంలోని కార్యాలయాలకు రావాల్సి వస్తే ఈ దారి గుండనే మహాముత్తారం మండలానికి రావాలి. మహబూబ్ పల్లి నుండి పోలారం, కాటారం వెళ్లే వాళ్లు ఈ దారి గుండనే వెళ్లాలి. గత ప్రభుత్వం మిషన్ కాకతీయ పథకం పేరుతో చెరువుల పునరుద్ధరణ చేస్తున్నామని చెప్పి ఈ చెరువును అభివృద్ధికి ఆమడ దూరంలో ఉంచింది. ఈ పోలారం చెరువుగట్టు పై ప్రయాణించే వాహనాలు ఒకటి వస్తే మరొకటి సైడ్ ఇవ్వలేని పరిస్థితి నెలకొన్నది. చెరువుగట్టు రోడ్డు వెడల్పు తక్కువ ఉంది కాబట్టి వాహనాల బ్రేకులు అదుపుతప్పితే జారి లోయల పడే అవకాశం లేకపోలేదు, ఇప్పటికైనా మండల ఉన్నతాధికారులు ఈ విషయాన్ని పరిగణలోకి తీసుకొని వెంటనే పోలారం చెరువు రోడ్డును వెడల్పు చేయాలని, గుంతలు తొలగించి మరమ్మత్తులు చెయ్యాలని ప్రభుత్వం తక్షణమే రవాణా సౌకర్యాలను కల్పించాలని చుట్టుపక్కల గ్రామస్తులు కోరుతున్నారు.

భాజాపా పాలకుర్తి మండల అధ్యక్షునికి ఘనసన్మానం

పాలకుర్తి నవభూమి జనవరి 19: భారతీయ జనతా పార్టీ రాష్ట్ర అధ్యక్షులు కిషన్ రెడ్డి ఆదేశాల మేరకు..జనగామ జిల్లా అధ్యక్షులు డాక్టర్ ఆరుట్ల దశమంత్ రెడ్డి, సమక్షంలో, పాలకుర్తి మండల అధ్యక్షులుగా, మారం రవికుమార్ ను, ప్రకటించిన అనంతరం శాతపురం గ్రామానికి విచ్చేయగా..శాతపురం గ్రామ భారతీయ జనతా పార్టీ నాయకులు రవికుమార్ ను శాలువాతో ఘనంగా సన్మానించారు.ఈ సందర్భంగా రవికుమార్ మాట్లాడుతూ.. నాపై బాధ్యత మరింత పెరిగిందని మండలంలోని అన్ని గ్రామాల నాయకులు కార్యకర్తల సూచనల మేరకు పార్టీని మరింత బలోపేతం చేస్తానని అన్నారు.ఈ సన్మానం కార్యక్రమంలో మండల ప్రధాన కార్యదర్శి వేల్పుల దేవరాజు, అనగంటి వెంకటేశ్వర్లు, సీనియర్ నాయకులు ఇటీకాల సోమాజి, 42వ బూత్ కన్వీనర్ బొందుగుల రాము, బీజేవైం మండల ఉపాధ్యక్షులు బొందుగుల కనకరాజు, గ్రామ ప్రధాన కార్యదర్శి ఏనుగుతల ప్రశాంత్, లక్ష్మణ్, వెంకన్న, వెంకటేష్, యాకన్నా తదితరులున్నారు.

నవభూమి దినపత్రిక వార్తకు స్పందన

ఆర్టీసీ బస్టాండ్ ఏర్పాటు

పాలకుర్తి బస్టాండ్ పూర్వవైభవ ఏర్పాటుకు నవభూమిలో జనవరి 3న ప్రచురణ

పాలకుర్తి మండల కేంద్రంలోని బస్టాండ్‌కు పూర్వవైభవం

జనగామ నవభూమి ప్రతినిధి జనవరి 19 జిల్లాలోని పాలకుర్తి నియోజక వర్గ మండల కేంద్రంలో ఆర్టీసీ బస్టాండ్ పున:పూర్వ వైభవం ఏర్పాటు కావడంతో ప్రయాణికులు ప్రజలు ఎంతో ఎంతో ఆనంద సంతోషాలతో సంబరాలుచేసుకుంటున్నారు.ఈప్రాంతం అంతా ప్రయాణికులతోబస్టాండ్ ప్రాంగణం కళకళలాడుతున్నది.ఈస%శీ%దర్భంగా ప్రజలు ప్రయాణికులు తెలంగాణరాష్ట్రముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి,వరంగల్ ఎంపి డాక్టర్ కడియం కావ్య, ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న, పాలకుర్తి ఎమ్మెల్యే మామీడాల.యశస్వినిరెడ్డి నియోజకవర్గ కాంగ్రెస్పార్టీ ఇన్చార్జి ఆనుమాండ్ల.ఝాన్సి రాజేందర్ రెడ్డి,జిల్లా కలెక్టర్ రిజ్వాన్ భాషా షేక్,జిల్లా అదనపు కలెక్టర్లు(స్థానిక సంస్థలు) పింకేష్ కుమార్,(రెవెన్యూ)రోహిత్ సింగ్,పాలకుర్తి మండల అధికారులు,పోలీస్ అధికారులు, ఆర్టీసీ యాజమాన్యానికి, సిబ్బందికి, రాజకీయ నాయకులకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలుపు తున్నామని తెలిపారు.గత 37యేండ్ల ఆర్టీసీ బస్టాండ్ పాలకుర్తి మండల కేంద్రంలో పునబీప్రారంభం ఏర్పాటు కావడంతో ప్రజలు సంతోష పడుతున్నారు.దీంతో పాటు దూర ప్రాంతాలైనతొర్రూరు,వరంగల్,ఖమ్మం,హైదారాబాద్,మహబూబ్ బాద్లకు వెళ్ళడానికి ముఖ్యమని దేవదైవ ప్రాంతాలైన కరీంనగర్, భద్రాచలం, వరకు రాకపోయే ప్రయాణ వసతి సౌకర్యాలను అంగ వైకల్యం,వృద్ధులు పిల్లలు, మహిళలు ,కూలీలు ఉద్యోగులకు ఆర్టీసీ బస్ ల సదుపాయాన్ని కల్పించి ఆదుకోగలరని ప్రజలు,ప్రయాణికులు ఎమ్మెల్యే జిల్లా, మండల ఉన్నతఅధికారులు,ఆర్టీసీ యాజమాన్యానికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలుపుతున్నారు.బస్టాండ్ పున:రుద్ధణకు పాలకుర్తి పోలీస్ అధికారులైన సీఐ మహేందర్ రెడ్డి,ఎస్సై లింగారెడ్డిలు స్వయంగా అధికారులతో నిరంతరం ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తున్నారు.పాలకుర్తి ఎబస్టాండ్ పూర్వ వైభవం రావడంతో మండల ప్రాంత పరిసర వాసులు ప్రజలు ప్రయాణికులు ఎంతో సంతోష పడుతూ హర్షాన్ని వ్యక్తం చేస్తున్నారు.

సోమవారం జరుగనున్న ప్రజావాణి తాత్కాలిక రద్దు

జయశంకర్ భూపాలపల్లి జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ.

కాటారం,జనవరి 19 నవభూమి ప్రతినిధి:జిల్లాలో రైతు భరోసా,నూతన రేషన్ కార్డులు విచారణ ప్రక్రియలో భాగంగా జిల్లా,మండల స్థాయి అధికారులు భాగస్వాములు అయినందున జనవరి 20 వ తేదిన సోమవారం నిర్వహించే ప్రజావాణి కార్యక్రమాన్ని తాత్కాలికంగా రద్దు చేసినట్లు జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ తెలిపారు.ఈ మేరకు ప్రజావాణి తాత్కాలిక రద్దుపై ఆదివారం ఒక ప్రకటన జారీ చేశారు.జిల్లా,మండల అధికారులు క్షేత్రస్థాయి విచారణ,21వ తేది నుండి జరుగనున్న గ్రామసభలు నిర్వహణ విధులలో నిమగ్నమై ఉన్నందున ప్రజావాణి కార్యక్రమాన్ని తాత్కాలికంగా రద్దు చేసినట్లు ఆయన తెలిపారు. ప్రజలు ఇట్టి విషయాన్ని గమనించి 20 వ తేదీ సోమవారం ప్రజావాణి దరఖాస్తులు ఇవ్వడానికి కలెక్టరేట్ కు రావొద్దని,అధికారులు అందుబాటులో ఉండరని ఆయన పేర్కొన్నారు.

గంగారం ఏజెన్సీలో జిల్లా పోలీస్ శాఖ ఆధ్వర్యంలో

ఉచిత వైద్య సేవలు

మహబూబాబాద్ జనవరి 19, నవభూమి ,: మహబూబాబాద్ జిల్లాలోని గంగారం ఏజెన్సీ మండలం గ్రామీణ ప్రాంతంలోని బాలికల ఆశ్రమ పాఠశాలలో జిల్లా పోలీస్ శాఖ ఆధ్వర్యంలో మెగా హెల్త్ క్యాంప్ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ప్రజలకు ఉచిత వైద్య పరీక్షలు, 300 దుప్పట్లు, 10 వాలీబాల్ కిట్లు, గ్రామస్థులకు ఉచితంగా మందుల పంపిణీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పంచాయతీ రాజ్, గ్రామీణ స్త్రీ, శిశు సంక్షేమ శాఖ మంత్రి ధనసరి సీతక్క హాజరయ్యారు ఈ సందర్భంగా మంత్రి ధనసరి సీతక్క మాట్లాడుతూ, వైద్యుడు మనకు కనిపించే దేవుడని,వైద్యులను కొనియాడారు. మారుమూల ప్రాంతాల్లో పోలీసులు వైద్య శిబిరాలు నిర్వహించడం అభినందనీయమని, వాతావరణ మార్పుల వల్ల కొత్త రోగాలు వస్తున్న నేపథ్యంలో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. పోలీసులు ప్రజలకు సేవ చేయడం, శాంతిభద్రతలను కాపాడడం అనేది వారి బాధ్యతని, వరదల సమయంలో పోలీసులు అందించిన సేవలు అభినందనీయమని అన్నారు.ఈ మెగా వైద్య శిబిరానికి చుట్టుపక్కల గ్రామాల నుంచి సుమారు 1500 మంది ప్రజలు హాజరయ్యారు. అన్ని రకాల వైద్య పరీక్షలు నిర్వహించి, ఉచితంగా మందులు అందజేశారు. ఈ కార్యక్రమంలో వృద్ధులకు దుప్పట్లు, యువతకు వాలీబాల్ కిట్లు పంపిణీ చేసారు.జిల్లా ఎస్పీ సుధీర్ రాంనాథ్ కేకన్ మాట్లాడుతూ,చదువును ఎప్పుడూ నిర్లక్ష్యం చేయవద్దని చదువు ద్వారా మాత్రమే ఒక సాధారణ వ్యక్తి ఉన్నత స్థానానికి చేరుతారని తెలిపారు. ప్రజల సమస్యలు, అవసరాల కోసం, భద్రత కోసం జిల్లా పోలీస్ ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటామని, మావోయిస్టు ప్రభావిత ప్రాంతాల్లో నివసించే ప్రజల సంక్షేమం, అభివృద్ధి కొరకే పోలీస్ శాఖ నిరంతరం శ్రమిస్తుందని తెలియజేసారు. అనారోగ్య సమస్యలతో బాధపడుతూ మారుమూల ప్రాంతాల్లో నివసిస్తున్న ప్రజలు, ప్రజా శ్రేయస్సును, ప్రజల సమస్యలను దృష్టిలో ఉంచుకుని వైద్య శిబిరాలను ఏర్పాటు చేయడం జరుగుతుందని అన్నారు. మారుమూల గ్రామాల్లో అభివృద్ధికి చాలా దూరంగా బ్రతుకుతున్న వారిని అభివృద్ధి మార్గం వైపు పయనించేలా పోలీసు శాఖ నిరంతరం కృషి చేస్తుందని, ఎవరైనా అనుమానస్పద వ్యక్తులు తమ గ్రామంలో కనిపించినా పోలీసులకు సమాచారం అందించాలని, ఏదైనా సమస్య ఉంటే పోలీసులను సంప్రదించాలని, పోలీసులు ప్రజలకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటూ వారి సమస్యలను చట్ట పరిధిలో పరిష్కరించి ప్రజలు తమ ప్రశాంతమైన జీవితాన్ని శాంతియుత వాతావరణంలో గడిపేలాగా చూడడమే పోలీసుల ప్రధాన లక్ష్యం అని అన్నారు. చదువు, క్రీడల్లో ప్రతిభ కలిగిన యువకులను ప్రోత్సహించడానికి, పోలీస్ శాఖ అలాగే ప్రభుత్వం తోడుగా ఉంటుందని, అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడే నిషేధిత మావోయిస్టులకు ఎలాంటి సహాయ సహకారాలు అందించకూడదని సూచించారు. పోలీస్ శాఖ ఆధ్వర్యంలో అనేక సేవా కార్యక్రమాలు నిర్వహించినట్లు ఇదేవిధంగా భవిష్యత్తులో సేవా కార్యక్రమాలను కొనసాగిస్తామని తెలిపారు. గ్రామాల్లోని యువత బాగా చదువుకొని మంచి ఉద్యోగాల్లో చేరి, ఏజెన్సీ ప్రాంత అభివృద్ధికి తోడ్పడాలని, తమ గ్రామానికి, జిల్లాకు మంచి పేరు తీసుకురావాలని కోరారు.ఈ కార్యక్రమంలో పాల్గొన్న ప్రజలకు భోజన సౌకర్యం కల్పించడం జరిగింది. వైద్య సేవలు అందించిన డాక్టర్ల బృందానికి మంత్రి సీతక్క శాలువా కప్పి కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో మహబూబాబాద్ డీఎస్పీ తిరుపతి రావు, గూడూరు సీఐ బాబురావు, రూరల్ సీఐ సరవయ్య, బయ్యారం సీఐ రవి, డోర్నకల్ సీఐ రాజేష్, ఎస్.బి సీఐ చంద్రమౌళి, ఎస్.ఐలు,ఇండియన్ మెడికల్ అసోసియేషన్ మహబూబాబాద్, నర్సంపేట డాక్టర్స్ బృందం, స్టాఫ్, సిబ్బంది పాల్గొన్నారు.

మహబూబాబాద్ జిల్లా పోలీస్ శాఖ ఆధ్వర్యంలో...
మెగా వైద్య శిబిరం

చిన్నగూడూరులో పూర్వ విద్యార్థుల కలయిక

ఆనాటి గురువులకు ఘన సన్మానం

మహబూబాబాద్ జనవరి 19, నవభూమి: 1987-88 విద్యా సంవత్సరంలో జెడ్ పి ఎస్ ఎస్ చిన్న గూడూరు హైస్కూల్ నుండి పదవ తరగతి పూర్తి చేసిన పూర్వ విద్యార్థులు, 37 సంవత్సరాల తర్వాత, తమ బాల్యం జ్ఞాపకాలను గుర్తుచేసుకోవడానికి మరోసారి చిన్న గూడూరు హైస్కూల్ ఆవరణంలో కలిసి ఒక స్మరణీయమైన కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ సందర్భంగా, నాటి గురువులు అయిన చంద్రమౌళి, యాదగిరి, సారంగపాణి లను పూలాభిషేకంతో స్వాగతించి, సరస్వతి విగ్రహానికి జ్యోతి ప్రజ్వలనం చేసి, గురువులకు సన్మానించారు. కార్యక్రమం ప్రారంభంలో, స్మృతి సందర్భంలో, నాటి గురువులు, పూర్వ విద్యార్థులైన అమరులను స్మరించుకొని రెండు నిమిషాలు మౌనంగా నివాళి అర్పించారు.ఆ తర్వాత, ఆనాటి మధుర జ్ఞాపకాలను పంచుకోవడానికి విద్యార్థులు ఒకరితో ఒకరు తమ అనుభవాలను పంచుకుంటూ నాటి గురువులను ఘనంగా సన్మానించి, పాదాభివందనాలు చేశారు.ఈ కార్యక్రమంలో, పూర్వ విద్యార్థులు దర్మసోత్ వెంకన్న, గాడిపెల్లి శ్రీహరి, నెహ్రూ, జంపాల చక్రధర్, జెట్టి వెంకన్న, డొనికెని వెంకన్న, శ్రీలత, పొన్నం రమేష్, నర్సయ్య, దేశగాని రమేష్, కోనం రమేష్, వీరనారాయణ, శ్రీదేవి, కృష్ణవేణి, నాగరాణి, వరలక్ష్మి, యాదగిరి, కాంతారావు, కిస్టు, మంగిలాల్ లు పాల్గొన్నారు.సాంస్కృతిక కార్యక్రమంలో, కొమురె వెంకన్న బృందం పాటలు, మిమిక్రీ, ఆటా పాటలతో అందర్నీ ఉత్తేజపరిచారు. జబర్దస్త్ రాజమౌళి, బండ వెంకన్న, భరత్, జిన్నా, సురేష్, ప్రవీణ్ లతో పాటు మహిళా కళాకారులు కూడా ఈ కార్యక్రమంలో పాల్గొని, ఉత్సాహాన్ని మరింత పెంచారు.